

# సంబురంగా తిరంగా

### నగరంలో పలుచోట్ల బిజెపి ఆధ్వర్యంలో సందడిగా తిరంగా యాత్రలు

3లో

అశోక నగర నుంచి ట్యాంక్బండ్ వరకు జరిగిన భారీ తిరంగా ర్యాలీలో పాల్గొన్న బిజెపి ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపి డా.కె. లక్ష్మణ్




హైదరాబాద్ వార్త




రాయిదుర్గంలో అడ్డుపడిన చెత్తను తొలగిస్తూ వరద నీటిని మళ్లిస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది

# ఠారెత్తిస్తున్న వాతావ'రణం'
# అంతా అప్రమత్తం

### శాఖలన్నీ 24 గంటలూ హై అలర్ట్ - విధుల్లో 3,565 మంది హైడ్రా సిబ్బంది
### 309 ప్రాంతాల్లో నిత్యం నిఘా - వరదనీరు సాఫీగా సాగేలా చర్యలు
### కల్వర్టుల వద్ద ఎప్పటికప్పుడు చెత్తతొలగింపు

లంగర్‌హౌజ్ బాపూఘాట్ వద్ద మూసీనదిని పరిశీలిస్తున్న కలెక్టర్ హరిచందన దాసరి

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో వివిధ శాఖలు అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఏ ఒక్కరికీ ప్రాణ నష్టం జరగకూడదని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు ఇస్తూ వరద పరిస్థితులపై సమీక్ష నేపథ్యంలో అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో అలర్ట్ అయింది. సహాయక చర్యలు అందించాల్సిన శాఖలన్నీ 24 గంటలపాటు డ్యూటీలో నిమగ్నమయ్యారు. ఎక్కడా రహదారులపై నీరు నిలవకుండా.. ఎప్పటికప్పుడు కల్వర్టుల్లో చెత్తను తొలగిస్తూ.. వరద సాఫీగా సాగేలా హైడ్రా బృందాలు పని చేస్తున్నాయి. నగర వ్యాప్తంగా 436 ప్రాంతాలు నీట మునిగే అవకాశం ఉందని హైడ్రా గుర్తించింది. ఇందులో 150 ప్రాంతాలు సమస్యాత్మకమైనవిగా గుర్తించి అక్కడ హెవీ మోటార్లు పెట్టడమే కాకుండా.. వరద సాఫీగా వెళ్లేలా ఏర్పాట్లను హైడ్రా చేసింది. మరో 142 ప్రాంతాల్లో కూడా ఇవే ఏర్పాట్లు చేసింది. కొద్దిపాటి సమస్య ఉండే ప్రాంతాలను 144 గుర్తించి అక్కడ వరద ముంచెత్తకుండా చర్యలు తీసుకుంటోంది. హైడ్రా డీఆర్ ఎఫ్ బృందాలు 51 రంగంలో ఉండగా.. మాన్సూన్ ఎమర్జన్సీ టీమ్లు 150 పని చేస్తున్నాయి. యిలా 3565 మంది విధుల్లో నిమగ్నమై ఉన్నారు. వీటికి తోడు 9 బోట్లను సిద్ధం చేసుకుని.. సమస్యాత్మక ప్రాంతాలకు వాటిని చేరవేసింది.

నగరంలో 309 ప్రాంతాల్లో నిత్యం నిఘా పెట్టింది. వర్షం వస్తున్నప్పుడు వరదను అంచనా వేసి మ్యాన్ హోళ్లను తెరవడం.. తర్వాత మూసేయడం.. క్యాచ్పిట్ల వద్ద చెత్తను నిరంతరం తీయడం వంటి విధులో వీరంతా ఉంటారు. వీరికి తోడు 20 బృందాలు నిత్యం ట్రాఫిక్ పోలీసులతో ఉంటూ.. వర్షం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా జాగ్రత్త పడుతున్నారు. చెట్లు పడిపోతే వెనువెంటనే తొలగించేందుకు ప్రత్యేకంగా ఉన్న బృందాలకు తోడు.. ట్రాఫిక్‌ను సులభంగా వెళ్లేందుకు 21 బైకు బృందాలు కూడా ఉన్నాయి. 212 డీవాటరింగ్ పంపులను నీరు నిలిచే ప్రాంతాల్లో అందుబాటులో ఉంచింది. ఐఎండీ, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్, తెలంగాణ డెవలప్మెంట్ ప్లానింగ్ సొసైటీ, మూడు పోలీసు కమిషనరేట్లతో పాటు జీహెచ్ ఎంసీ, ఫైర్ కంట్రోల్ రూంలలో హైడ్రా సిబ్బంది ఉంటూ ఎప్పటికప్పుడు హైడ్రా కంట్రోల్ రూంకు సందేశాలను పంపే వ్యవస్థను ఏర్పటు చేసింది.

జీహెచ్ ఎంసీ, ట్రాఫిక్ ఇలా సంబంధిత విభాగాలతో సమన్వయంగా పని చేస్తూ ఎక్కడా సమస్య తలెత్తకుండా ఏర్పాట్లుచేసింది.



నార్సింగి మున్సిపాలిటీ మంచిరేవులలో శిథిలావస్థకు చేరుకున్న పురాతన ఇళ్లను నేలమట్టం చేస్తున్న దృశ్యం

## బయటకు రావాలంటే బిక్కు బిక్కు..

### తెరపిచ్చి..అకస్మాత్తుగా దంచేస్తున్న వర్షం

జంట నగరాల్లో బుధవారం కుండపోత వర్షం కురిసింది. వాతావరణం తెరపిచ్చినట్టే కనిపించి.. అకస్మాత్తుగా వాన దంచేసింది. బోయిన్ పల్లి, తిరుమలగిరి, అల్వాల్, బొల్లారం, ప్యాట్నీ, పారడైజ్, బేగంపేట్, మారేడుపల్లి ప్రాంతాల్లోని ప్రధాన రహదారులతో పాటు కాలనీలకు వరద భారీగా చేరింది. పలు చోట్ల డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. బషీర్‌బాగ్, నారాయణగూడ, హిమాయత్ నగర్, అబిడ్స్, కోఠి, సుల్తాన్‌బజార్, బేగంబజార్, సైఫాబాద్, ఖైరతాబాద్ పరిసరాల్లోనూ ఎడతెరిపి లేకుండా వాన కురుస్తోంది. ఫ్లై ఓవర్ల కింద, బస్టాప్‌ల వద్ద ద్విచక్రవాహనదారులు తలదాచుకున్నారు. మియాపూర్, చందానగర్, లింగంపల్లి, గచ్చిబౌలి, మాదాపూర్, రాయదుర్గం, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. నాంపల్లి, బషీర్‌బాగ్, హిమాయత్‌నగర్, లంగర్‌హౌస్, గుడిమల్కాపూర్, గోల్కొండ, జియాగూడ, మెహదీపట్నం, ఆసిఫ్‌నగర్‌లో కురుస్తున్న భారీ వర్ష పడింది. అంబర్‌పేట, కాచిగూడ, బర్కత్‌పురా, సైదాబాద్, చంపాపేట్, సరూర్‌నగర్ రోడ్లపైకి భారీ వరదచేరింది. వర్షానికి ఎల్ బీనగర్ వద్ద ట్రాఫిక్ ఏర్పడి విజయవాడకు వెళ్లే పలు వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. ఉప్పల్, నాగోల్, వనస్థలిపురం, హయత్‌నగర్‌లో జోరు వర్షం కురిసింది. వర్షం కారణంగా తుక్కుగుడా ఓఆర్ఆర్ వద్ద వరద నీరు నిలిచిపోయింది. భారీవర్షాలను దృష్టిలో ఉంచుకొని ఒక్కపూట బడులు నిర్వహించాలని విద్యాశాఖ ఆదేశించింది. ఐటీ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వాలని పోలీసులు ఆయా సంస్థలకు సూచించారు.

## ఉన్నతాధికారులూ
# క్షేత్ర స్థాయిలోనే..

### జిహెచ్ఎంసి ఉద్యోగులకు సెలవులు రద్దు - లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు - క్షణాల్లో రంగంలోకి దిగేలా ఎమర్జెన్సీ టీంలు సిద్ధం



ముసారాంబాగ్ బ్రిడ్జిని పరిశీలిస్తున్న కమిషనర్

**హైదరాబాద్ :** ఎలాంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు జిహెచ్ఎంసి యంత్రాగం సర్వసన్నద్ధంగా ఉందని కమిషనర్ ఆర్.వి కర్ణన్ తెలిపారు. బుధవారం జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్‌లోని కంట్రోల్‌రూంను కమిషనర్ తనిఖీ చేసి ఫిర్యాదులుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం మోస్తారు వర్షాలు కురుస్తున్నాయనీ రాత్రినుంచి అధిక వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ అప్రమత్తం చేసిందన్నారు. ఈ క్రమంలో జీహెచ్ఎంసీ ఉద్యోగులకు సెలవులు రద్దు చేశామని చెప్పారు. ఉన్నత అధికారులను హెడ్ క్వార్టర్‌లో ఉండాలని ఆదేశించామని జోనల్ కమిషనర్‌లు, డిప్యూటీ కమిషనర్‌లు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ పరిస్థితిని గమనిస్తూ ఎక్కడికక్కడ చక్కదిద్దుతున్నారన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజల్ని సురక్షి      త ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారని అన్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు శిథిలావస్థకు చేరిన భవనాలలో నివాసం ఉంటున్న ప్రజలను ఖాళీ చేయిస్తున్నారుని పౌరుల ఫిర్యాదులపై స్పందించేందుకు, సహాయక కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో ప్రభావంతంగా చేపట్టేందుకు పోలీస్, హైడ్రా, విద్యుత్, జలమండలి, మెట్రో రైలు, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల

## మేకల మేతకోసం వెళ్లి వరద నోట్లోకి..

### మెరుపువేగంతో యువకుడిని కాపాడిన హైడ్రా

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** పాతబస్తీలోని యాకుత్‌పురా రైల్వే స్టేషన్ దగ్గరలోని వరద కాలువలో కొట్టుకుపోతున్న ఓ యువకుడిని హైడ్రా సిబ్బంది బుధవారం కాపాడింది. ఆ పరిస రాల్లో పని చేస్తున్న హైడ్రా సిబ్బందికి సమాచారం అందగానే.. ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను ప్రారంభించింది. కాలువలోకి దిగడానికి ఏమాత్రం అవకాశం లేని ప్రమాదకర పరిస్థితుల్లో నిచ్చెన కిందకు వేసి దాని ద్వారా యువకుడిని కాపాడింది. మేకల మేతకోసం చెట్టు కొమ్మలను తీసుకువచ్చేందుకు స్థానికంగా నివాసముండే గౌస్(35) ప్రయత్నించాడు. ప్రమాదవసాత్తు వరద కాలువలోకి జారుకున్నాడు. ఆయనను చూసిన వారు వెంటనే 100 మీటర్ల దూరంలో కచ్చామోరీల్లో చెత్తను తొలగించే పనిలో ఉన్న హైడ్రా సిబ్బందికి సమాచారం ఇచ్చారు. హైడ్రా ఇన్‌స్పెక్టర్ బాలగోపాల్ మెరుపువేగంతో అక్కడకు చేరుకుని గౌస్‌ను కాపాడారు. రెయిన్ బజార్ కార్పొరేటర్ వసీంతో పాటు..హైడ్రా సిబ్బంది వంశీ, బాలరాజు తదితరులు యువకుడిని కాపాడినవారిలో ఉన్నారు.



వరదలో చిక్కుకున్న మేకల కాపరిని బయటకు తీసుకొస్తున్న హైడ్రా సిబ్బంది

## ఎమర్జెన్సీ అయితే విద్యుత్ అంబులెన్సులు : సిఎండి

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** భారీ వర్షాలు పడే అవకాశమున్నదన్న హెచ్చరికల నేపథ్యంలో విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉందని టిజిఎస్‌పిడిసిఎల్ సిఎండీ ముషారఫ్ ఫరూఖీ తెలిపారు. ఉద్యోగులకు సెలవులు రద్దు చేయడంతోపాటు ఇంజినీర్లు, సిబ్బంది తప్పని సరిగా హెడ్ క్వార్టర్ లో వుంటూ 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. కార్పొరేట్ కార్యాలయంతో పాటు, ఇతర జోనల్, సర్కిల్ కార్యాలయాల్లో పని చేసే దాదాపు 200 మంది ఇతర విభాగాల అధికారులను, సిబ్బందిని క్షేత్ర స్థాయి ఆపరేషన్ సర్కిళ్లకు కేటాయించినట్లు తెలిపారు.

క్షేత్ర స్థాయి తనిఖీలో భాగంగా హుస్సేన్‌సాగర్ సబ్ స్టేషన్‌ను ఆపరేషన్స్ డైరెక్టర్ నర్సింహులుతో కలిసి సందర్శించిన సిఎండీ ఈఆర్‌సి వాహనాలను, ఎఫ్‌వోసి ఆటోల్లో వున్న పరికరాల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా సిఎండీ మాట్లాడుతూ సంస్థ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో విద్యుత్ సరఫరా పర్యవేక్షణ కోసం 24 గంటలు అందుబాటులో ఉండేలా ఓఅండ్ఎం సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. అలాగే గ్రేటర్ హైదరాబాద్‌లో 213 సెక్షన్ ఆఫీసులకు చెందిన ఫ్యూజ్ కాల్ ఆఫీస్‌ల్లో జిపిఎస్ ఆధారంగా పని చేసే అత్యాధునిక ఆటోలు, సంస్థ పరిధిలో ఎలాంటి అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు వీలుగా విద్యుత్ అంబులెన్సు తరహాలో 167 ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం వాహనాలు సరిపడా సిబ్బంది పరికరాలతో అందు బాటులో ఉన్నాయన్నారు. వర్షాలు కురిసినప్పుడు వరద అపార్ట్మెంట్ సెల్లార్లలో చేరి విద్యుత్ మీటర్లు వున్న ప్యానల్ బోర్డును తాకే అవకాశ ముంటుందని కావున అలాంటి ప్రాంతాల్లో అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యుత్ సరఫరా పరంగా ఎలాంటి అత్యవసర పరిస్థితులు కలిగినా .



హుస్సేన్‌సాగర్ సబ్‌స్టేషన్‌ల్లో ఎమర్జెన్సీ బృందాల పరికరాలను పరిశీలిస్తున్న సిఎండి ముషారఫ్ ఫరుఖీ

# పరామర్శలు..భరోసాలు

### ముంపు ప్రాంతాల్లో అధికార, అనధికారుల సుడిగాలి పర్యటనలు బాధితులకు హామీలు ఇస్తున్న నేతలు



కంటోన్మెంట్ 6వ వార్డులోని ముంపు ప్రాంతాలను పర్యటించిన సిఈఓ మధుకర్ నాయక్ తదితరులు

**కంటోన్మెంట్, ఆగస్టు 13 ప్రభాతవార్త:** ఇటీవల కురుస్తున్న బారీ వర్షాల కారణంగా కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని ముంపు ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటున్నామని బోర్డు సిఈఓ మధుకర్ నాయక్ తెలిపారు. బుధవారం 6వ వార్డులోని రామ్‌రెడ్డి కాలనీ, హర్షవర్ధన్ కాలనీ, సీతారామ్‌పూర్ వంటి ముంపు ప్రాంతాలను ఆయన పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్, నాయకులు మల్యాద్రి, వైద్యనాథ్, ఈశ్వర్, క్రిష్ణ, కేశవులు, నాగేశ్వర్ రావ్,క్రిష్ణ యాదవ్, సాయిబాబా, ప్రకాశ్,వి..ఆర్.ఆసుపత్రి ఎండి నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.




దుండిగల్‌లో వరద పరిస్థితిని సమీక్షిస్తున్న కమిషనర్

### దుండిగల్‌లో కమిషనర్ సమీక్ష

**దుండిగల్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో బుధవారం దుండిగల్ పురపాలిక సంఘం సమావేశ మందిరంలో కమిషనర్ వెంకటేశ్వర్‌నాయక్ వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. తాజా పరిస్థితులపై చర్చించారు. చెరువులు, కుంటలు, నాలాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి నీటిమట్టం పెరిగి తెగిపోయే అవకాశం ఉంటే ముందస్తు చర్యలతో సిద్ధంగా ఉండాలన్నారు. విరిగిన పడిన చెట్లను వెంటనే తొలగించి రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలన్నారు. విద్యుత్ స్తంభాలు విరిగి పడడం, తీగలు తెగిపడడం వంటివి జరగకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. అదే విధంగా రహదారులపై వరద నీరు పొంగినప్పుడు ట్రాఫిక్ మళ్ళింపు చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు జరగకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సయ్యద్ మతీన్, జీడిమెట్ల ట్రాఫిక్ ఏసిపి, సిఐ, దుండిగల్ సిఐ, దొమ్మరపోచంపల్లి విద్యుత్ ఏఈ, ఇరిగేషన్ ఏఈ పాల్గొన్నారు.



డ్రగ్స్‌తో పట్టుబడిన యువకుడు

## ఎల్లారెడ్డి గూడలో డ్రగ్స్ కలకలం

### 6 ప్యాకెట్లు స్వాధీనం

**యూసుఫ్‌గూడ, ఆగస్టు 13, ప్రభాతవార్త :** డ్రగ్స్ రహిత తెలంగాణగా పోలీసులు ప్రయత్నిస్తుంటే మరో పక్క ఏదో ఒక చోట డ్రగ్స్‌తో పట్టుబడుతూనే ఉన్నారు. పోలీసులు ఎప్పటికప్పుడు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నప్పటికీ డ్రగ్స్ సప్లైదారులు గుట్టుచప్పుడు కాకుండా సరఫరాలు చేస్తున్నారు. తాజాగా ఎల్లారెడ్డి గూడలో రజాక్ అనే వ్యక్తి బెంగళూరు నుంచి ఎమ్‌డీఎమ్‌ఏ డ్రగ్స్ తీసుకుని రాగా పోలీసులు అతడిని ఇంటి వద్ద సోదాలు నిర్వహించడంతో 0.75 గ్రాముల 6 ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ నిందితునికి
# నిలువుకాళ్ల జీతం!

### న్యాయమూర్తి ఆదేశం

**నార్సింగి, ఆగస్టు 13, ప్రభాతవార్త :** డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన మందుబాబుకు న్యాయస్థానం సరికొత్త రీతిలో పనిష్మెంట్ విధించారు. పురాణాపూల్‌కు చెందిన సందీప్ గతంలో పలు పర్యాయాలు హెచ్చరించినా మద్యం తాగి వాహనం నడుపుతున్నాడు. అతనికి బిఎసి రీడింగ్ 200పైగా నమోదైంది. నిందితుడిని ట్రాఫిక్ పోలీసులు కోర్టులో హాజరు పరిచారు. న్యాయస్థానం హెచ్చరికలను పరిగణలోకి తీసుకోకుండా వ్యవహరిస్తున్నందుకు రూ.2500 జరిమానా విధించింది. మద్యం సేవించి వాహనాలు నడపరాదు అంటూ పోలీసు హెచ్చరిక బోర్డును చేత పట్టుకుని రోజంతా నడిరోడ్డుపై ట్రాఫిక్ విధులు నిర్వహించాలని న్యాయమూర్తి ఆదేశించారు. ఈ మేరకు బుధవారం నార్సింగి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నిరంజన్‌రెడ్డి సందీప్‌కు నార్సింగిలోని మైహోం అవతార్ జంక్షన్ వద్ద డ్యూటీ వేశారు. ఉదయం పదిన్నర గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు తన చేతుల్లో మద్యం సేవించి వాహనం నడుపరాదని ప్లకార్డ్‌ను పట్టుకొని వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ వాహనదారులంతా రవాణా శాఖ నిబంధనలు పాటించాలని సూచించారు.



నిందితుడిని మైహోం అవతార్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ నిబంధనల బోర్డుతో ఆరు గంటలపాటు నుంచోబెట్టిన నట్రాఫిక్ పోలీసులు




ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో మృతి చెందిన సింధు

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**మలక్‌పేట, ఆగస్టు 13, ప్రభాతవార్త:** ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ మహిళ మృతి చెందిన సంఘటన చాదర్ ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ బ్రహ్మ మురారి కథనం ప్రకారం నాంపల్లి రెడ్ హిల్స్‌లో నివసిస్తున్న గృహిణి సింధు సూర్యాన్ (45) ద్విచక్ర వాహనంపై మలక్ పేట పల్టన్ వైపు వెళుతుండగా మలక్ పేట ఫ్లైఓవర్ వద్ద అచ్చంపేట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో సింధు తలకు తీవ్ర గాయాలు అవ్వడంతో అక్కడికక్కడే మృతి చెందారు. దీంతో ఆర్టీసీ బస్సు డ్రైవర్ వెంకటేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇన్ స్పెక్టర్ బ్రహ్మ మురారి ఆధ్వర్యంలో చాదర్ ఘాట్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పరిషత్ సిబ్బందికి సకాలంలో వేతనాలు చెల్లించాలి

**ముషీరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** తెలంగాణ వైద్య విధాన పరిషత్‌లో పనిచేస్తున్న సిబ్బందికి ప్రతి నెలా సకాలంలో వేతనాలు చెల్లించాలని తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వి.వేణు కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్స్‌పల్ సెక్రటరీ మరియు వైద్య విధాన పరిషత్ కమీషనర్‌లను యూనియన్ ప్రతినిధులు కలసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని జిల్లా, ఏరియా వైద్యశాలలు, కమ్యూనిటీ సెంటర్లు, మాతాశిశు కేంద్రాలు మరియు డిస్పెన్సరీలలో పనిచేసే ఉద్యోగులకు ప్రభుత్వం గ్రాంట్ ఇన్ ఎయిడ్ గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు మంజూరు చేస్తున్నప్పటికీ సకాలంలో అందకపోవటం వల్ల ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఎం.శ్రీనివాసమూర్తి, కార్యదర్శి జగన్‌మోహన్‌రావు, నాయకులు అనంత, కళ్యాణి, ఎం.సి.ఎస్.రాజు, బాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చెయ్యండి

ఎమ్మెల్యే కూనంనేని సాంబాశివరావు

**నిజాంపేట్, ఆగస్టు 13, ప్రభాతవార్త :** ఈ నెల 20 నుండి 22వరకు కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారంలో నిర్వహించనున్న సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబాశివరావు కోరారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పర్యటనలో భాగంగా ఆయన కాంగ్రెస్ ఇంచార్జి కోలాన్ హనుమంత్ రెడ్డితో భేటీ అయ్యారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు యూసఫ్, రాష్ట్ర నాయకులు ఏసురత్నం, సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, మండల కార్యదర్శులు స్వామి, శ్రీనివాస్, నాయకులు యాదయ్య, దస్తగిరి, సుంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిషనర్‌గా శ్రీనివాస్ రెడ్డి

**మైలార్‌దేవ్‌పల్లి, ఆగస్టు 13, ప్రభాతవార్త:** జీహెచ్ఎంసి చార్మినార్ జోన్ జోనల్ నూతన కమిషనర్‌గా సోలిపేట శ్రీనివాస్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంత వరకు చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్‌గా విధులు నిర్వహించిన టి.వెంకన్న ఎంఎ అండ్ యుడి విభాగానికి బదిలీ అయ్యారు. వెంకన్న స్థానంలో మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా విధులు నిర్వహించిన సోలిపేట శ్రీనివాస్ రెడ్డికి పూర్తి స్థాయి అదనపు బాధ్యతలను అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోన్ పరిధిలోని మలక్‌పేట్, సంతోష్‌నగర్, చాంద్రాయణగుట్ట, చార్మినార్, ఫలక్‌నుమా, రాజేంద్రనగర్ సర్కిళ్ల పరిధిలోని ప్రజల సమస్యలను పరిష్కారానికి ఎప్పటికప్పుడు స్పందిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఆరోగ్యమిత్రలకు పదోన్నతులు ఇవ్వాలి

**ఆగస్టు 13, ప్రభాతవార్త:** రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ లో దాదాపు 50 టీం లీడర్ పోస్టులను ఖాళీలుగా చూపించిన రాష్ట్ర ప్రభుత్వం , 18 సంవత్సరాలుగా ఆరోగ్యశ్రీలో ఆరోగ్య మిత్రాలుగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు టీం లీడర్స్ గా ప్రమోషన్స్ కల్పించిన తర్వాతనే, మిగతా ఖాళీలన్నింటినీ భర్తీ చేయాలని ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సీఈవో ఉదయ్‌కుమార్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కుమార్, ఉపాధ్యక్షులు సుమన్, హైదరాబాద్ అధ్యక్షులు రాజు, నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగరాజు, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు రాసాల శ్రీనివాస్,రాష్ట్ర కమిటీ సభ్యులు, వజ్ర, రవీందర్, జనగాం జిల్లా ఆరోగ్య మిత్ర తదితరులు పాల్గొన్నారు.

### రూ.36 లక్షలతో రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

**హైదరాబాద్ ఆగస్టు 13 ప్రభాతవార్త:** గోల్నాక డివిజన్‌లో రోడ్ల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నట్లు అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బుధవారం డివిజన్‌లోని సంజయ్ గాంధీనగర్‌లో రూ.36 లక్షల వ్యయం తో నిర్మించతలపెట్టిన నూతనంగా వర్షపు నీళ్ల నాలా పైప్ లైన్ పనులను స్థానిక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించిన అనంతరం ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసి అధికారులు, స్థానిక బస్తి కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్టిసి బస్సును ఢీ కొట్టిన డిసిఎం డ్రైవర్

**బేగంపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త :** నిర్లక్ష్యంగా డీసీఎం వాహనాన్ని నడిపి ఆర్టీసీ బస్సును ఢీ కొట్టిన ఘటన ఘటనలో ఆర్టీసీ డ్రైవర్‌కు గాయలైన సంఘటన బేగంపేట పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. రాణిగంజ్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు మంగళవారం రాత్రి గం 7ల సమయంలో కొండా పూర్ నుంచి సికింద్రాబాద్ వైపు వస్తుండగా బేగంపేట సీటీఓ జంక్షన్ సిగ్నల్ వద్దకు చేరుకున్న సమయంలో నిర్లక్ష్యంగా డీసీఎం నడుపుతున్న వ్యక్తి డీసీఎంతో ఆర్టీసీ బస్సు ను బలంగా ఢీకొట్టాడు.ఈ ఘటనలో ఆర్టీసీ బస్సు డ్రైవర్ రాంచందర్‌కు గాయాలయ్యాయి.ఈ ఘటనలో బస్సు ముందు భాగం దెబ్బతింది.బాధితుడి ఫిర్యాదు మేరకు బేగంపేట పోలీసులు డీసీఎం డ్రైవర్ హిందూ కుమార్‌పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### ఎమర్జెన్సీ అయితే విద్యుత్ అంబులెన్స్‌లు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

తమ విద్యుత్ బిల్లు పై కిందిభాగంలో ముద్రించిన అధికారులకు గాని..1912కి గాని, స్థానిక ఎఫ్‌వోసికి గాని, కింది సూచించిన సర్కిళ్ల ప్రత్యేక కంట్రోల్ రూమ్ లకు గాని తెలియజేయగలరని తెలిపారు.

## పాతనగరం అభివృద్ధి కోసం ఎంఐఎం కృషి

**చార్మినార్, ఆగస్టు 13, ప్రభాతవార్త :** పాతనగరం అభివృద్ధి కోసం ఎంఐఎం నిరంతరం కృషి చేస్తున్నదని హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. చందూలాల్ బారాదరి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో మోడరన్ జిమ్, మొగల్‌పుర సుల్తాన్‌షాహిలో ఉర్దూ మీడియం హైస్కూల్ భవనాన్నిమొగల్ పురడివిజన్‌లో కొత్తగా అరవై లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన లైబ్రరీని ఎంపి అసదుద్దీన్ ఓవైసీ ప్రారంభించారు.



వెయిట్ లిఫ్టింగ్ చేస్తున్న ఒవైసి

# మత్తు వదిలిస్తాం

మాదక ద్రవ్యాల నిరోధంపై నిషాముక్త్ భారత్‌లో అవగాహన

**కొంపల్లి, ఆగస్టు 13, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన నిషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కొంపల్లి మున్సిపల్ కమిషనర్ ఎన్ కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో మెప్మా సభ్యులతో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఒక్కరూ డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ తమతో పాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తామని, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామి అవుతారని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా సభ్యులతో పాటు మేనేజర్ శ్రీనివాస్ గౌడ్, ఆర్ఐ రాజు, శానిటరీ ఇన్స్పెక్టర్ బి జానీ ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**మత్తు పదార్థాలకు బానిస కాకండి**

**బేగంపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త :** బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిషాముక్త్ భారత్ అభియాన్‌ను బుధవారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా.కె.పద్మావతి ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల వినియోగాన్ని నిషేదించాలని విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయిం చారు. నేటి యువత ఎక్కువగా మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటోందని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు, ఎన్ఎస్ఎస్ పీఓలు పాల్గొన్నారు. డా.జి.నర్సింహులు, డా.సరిత, డా.మధుకర్‌రావు, డా. కె.వెంకటేశ్వర్లు, డా.డి.ప్రసన్న అధ్యాపకులు పాల్గొన్నారు.



మణికొండ ఆర్టీఏ కార్యాలయంలో వాహనదారులతో పాటు మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేస్తున్న డిటిసి సదానంద్, ఎంవిఐల దృశ్యం

**డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములవుదాం**

**నార్సింగి, ఆగస్టు 13 ప్రభాతవార్త :** డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో మనమందరం భాగస్వాములం అవుదామని రంగారెడ్డి జిల్లా రవాణా శాఖ అధికారి సదానందం పేర్కొన్నారు. బుధవారం మణికొండలో ఉన్న డిటిసి కార్యాలయంలో ఎంవిఐలు, ఉద్యోగులు, వాహనదారులతో కలిసి డిటిసి సదానందం మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ పిల్లలు, పెద్దలూ అందరూ దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఓఎస్ హేమంత్, పద్మ, ఎంవిఐ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రొఫెసర్ లక్ష్మణ్ తదితరులు

## ప్రభుత్వాలు ఆదివాసీల హత్యాకాండను ఆపాలి

**ముషీరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** ప్రభుత్వం ఆదివాసీలపై చేస్తున్న హత్యాకాండను నిరసిస్తూ ఈనెల 24న వరంగల్‌లో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభను విజయవంతం పలువురు నేతలు పిలుపునిచ్చారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో బహిరంగ సభ గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ జనవరి 2024 నుంచి దాదాపు 20 నెలలుగా ఆపరేషన్ కగార్ కొనసాగుతున్న ఎన్‌కౌంటర్లలో ఉద్యమకారులు, ఆదివాసీలు ఆరువందలకు పైగా హత్యగావింపబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ఆదివాసీల హత్యాకాండను కొనసాగిస్తున్నాయని, దీనిని ప్రతి ఒక్కరూ ఖండించాలని అన్నారు. ఆదివాసీ హత్యాకాండను వ్యతిరేకిస్తూ ఆదివాసీల హక్కుల సంఘీభావ వేదిక అనేక ఉద్యమాలు చేస్తున్నదని, అందులో భాగంగానే ఈనెల 24న వరంగల్‌లో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ నారాయణరావు, జక్క బాలయ్య, వెంకటయ్య, అన్వనర్‌ఖాన్, భవాని, పీడీఎం చంద్రమౌళి, విరసం రాము, టీపీఎఫ్ అంబయ్య, ఐఎఫ్‌టియూ శివబాబు, పృధ్వీ, నాగిరెడ్డి, ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి

**యూసుఫ్‌గూడ, ఆగస్టు 13, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం రాబోయే ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకునేందుకు నాయకులు, కార్యకర్తలు సంసిద్ధులు కావాలని సికింద్రాబాద్ మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ అన్నారు. నియోజకవర్గం పరిధిలోని ఎర్రగడ్డ గోకుల్ థియేటర్ వద్ద అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ కంజర్ల శ్రీనివాస్ యాదవ్, మోసిన్ కురేసి, ఎర్ర కృష్ణకుమార్, దూడల రవిగౌడ్, పోతురాజు నర్సింగ్‌రావు, విజయ్‌యాదవ్, రమేష్‌నాయక్, దీపక్, యాదగిరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు. దివంగత మాగంటి గోపీనాథ్ మరణంతో ఉప ఎన్నికకు సిద్ధంగా ఉన్న జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఆశిస్తున్నట్లు తానే బరిలో దిగుతున్నట్లు వస్తున్న కథనాలు అవాస్తవమని కాంగ్రెస్ నాయకులు వేణుగోపాలస్వామి స్పష్టం చేశారు. ఎవరికి టికెట్ వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం అహర్నిశలు పాటుపడతానని పేర్కొన్నారు.

## బాధితురాలు పోగొట్టుకున్న గోల్డ్ చైన్ రికవరీ

**కొంపల్లి, ఆగస్టు 13, ప్రభాతవార్త :** ప్రగతి నగర్‌కు చెందిన ఇందిరా ప్రియదర్శిని చుందూరు (40) అనే మహిళ, ఇటీవల తన 12 గ్రాముల బంగారు గొలుసును బాజరంగ్ జువెలర్స్ షాపు బయట పోగొట్టుకున్నారు. ఆమె ఫిర్యాదు మేరకు, బచుపల్లి పోలీస్ స్టేషన్ డీఐ ఎన్. సురేష్ ఆయన క్రైమ్ బృందం తక్షణమే రంగంలోకి దిగారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, చుట్టుపక్కల ఉన్న సీసీ కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా పోయిన బంగారు గొలుసు ఆచూకీని గుర్తించారు. అనంతరం, పోలీసులు ఆ గొలుసును సేకరించి, ఫిర్యాదుదారురాలు అయిన ఇందిరా ప్రియదర్శిని చుందూరుకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా పోలీసులు చూపిన వేగవంతమైన స్పందన, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సమస్యను పరిష్కరించిన తీరుపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. డీఐ సురేష్ ఆయన బృందం సమర్థవంతమైన పనితీరును ప్రదర్శించి, ప్రజల భద్రత పట్ల తమ అంకితభావాన్ని చాటుకున్నారు.

## క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుతామంటూ టోకరా

**బేగంపేట ఆగస్టు 13,ప్రభాతవార్త :** క్రెడిట్ కార్డు లిమిట్‌ను పెంచుతామంటూ ఒకరిని నమ్మించి ఆన్‌లైన్ ద్వారా రూ 12,350లను సైబర్ మోసగాళ్లు కాజేసిన సంఘటన బేగంపేట పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి.రసూల్‌పురా బాలంరాయి అంబేద్కర్ నగర్‌కు చెందిన దబ్బెట నాగజ్యోతికి గత ఏడాది మే 23న గుర్తు తెలియని వ్యక్తి ఆమెకు ఫోన్ చేసాడు. మీకు ఎస్‌బీఐ క్రెడిట్ కార్డు ఉంటే దాన్ని క్రెడిట్ లిమిట్‌ను పెంచుతామంటూ ఆమెను నమ్మించాడు.అతని మాటలు నమ్మిన సదరు మహిళ అతను పంపించిన మొబైల్ లింక్‌ను ఓపెన్ చేసింది.ఈ క్రమంలో మీఫోన్‌కు వచ్చిన ఓటీపీ చెప్పాలంటూ అడగడంతో ఓటీపీనీ షేర్ చేసింది.వెంటనే ఆమె ఖాతా నుంచి రూ 12,350లు మాయం చేసారు.అనంతరం బాధితురాలు తనకు కాల్ చేసిన వ్యక్తి ఫోన్‌కు ఫోన్ చేయగా స్పందన లేదు.దీంతో తాను మోసపోయానని గ్రహించి అప్పట్లో సైబర్ హెల్ప్ లైన్‌కు సమాచారం అందించింది. తనను మోసం చేసి డబ్బులు కాజేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలంటూ తాజాగా బేగంపేట పోలీసులకు ఫిర్యాదు చేసారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

## ఉన్నతాధికారులూ క్షేత్రస్థాయిలోనే...

(మొదటి పేజీ తరువాయి)

సమన్వయంతో నగరంలో ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం వాటిల్లకుండా అవసరమైన ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రిలీఫ్ కార్యకలాపాలను డిప్యూటీ కమిషనర్, స్థానిక తహసీల్దార్ లు చూసుకుంటున్నారు. జీహెచ్ఎంసీకి అప్లికేషన్, కంట్రోల్ రూమ్, మీడియం ద్వారా వచ్చే ప్రజా ఫిర్యాదుల పై సత్వరమే స్పందిస్తున్నామని చెప్పారు. నాలాల వద్ద రక్షణ చర్యలు చేపట్టామనీ ప్రజలు లోతట్టు ప్రాంతాల లోకి వెళ్లకూడదని కమిషనర్ సూచించారు.

**అత్యవసరమైతేనే బయటికి రండి**

వర్షాల నేపథ్యంలో రోడ్లపై ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశం ఉంటుందని నగర ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రావొద్దనీ కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే మ్యాన్ హోల్ లను ఎట్టి పరిస్థితుల్లోనూ తెరవవద్దు అని కమిషనర్ జీహెచ్ఎంసి, జలమండలి, హైడ్రా సిబ్బంది, ప్రజలకు సూచించారు. మ్యాన్ హోల్ పై ఏమైనా ఫిర్యాదులు ఉంటే జీహెచ్ఎంసి కంట్రోల్ రూమ్ కు సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే ట్రాఫిక్ చోకింగ్ పాయింట్ లపై ప్రత్యేక ఫోకస్ పెట్టామని ట్రాఫిక్ జామ్ కాకుండా పోలీస్, హైడ్రాతో సమన్వయం చేసుకుంటుంటూ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా కృషి చేస్తున్నామని తెలిపారు.

ముసారాంబాగ్ బ్రిడ్జిని పరిశీలించిన కమిషనర్..

గరంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో మూసి పరివాహక ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా, లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈమేరకు బుధవార ఉదయం మూసారాంబాగ్ , మలక్ పేట సర్కిల్‌ల పరిధిలోని మూసారాంబాగ్ వంతెన సహా ప్రగతిలో ఉన్న నిర్మాణ పనులను పరిశీలించారు. మూసి వెంబడి ప్రయాణిస్తూ నీటి ప్రవాహ ఉధృతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల కారణంగా మూసీ నీటి మట్టాలు పెరిగే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని, సమీప ప్రాంతాల ప్రజల భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.



జూబ్లీ బస్టేషన్‌ను తనిఖీ చేస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

## మోడల్ బస్‌స్టేషన్‌గా జెబిఎస్‌ను అభివృద్ధి చేస్తా

ఎమ్మెల్యే శ్రీగణేష్ హామీ

**కంటోన్మెంట్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** సికింద్రాబాద్ జెబిఎస్‌ను మోడల్ బస్‌స్టేషన్‌గా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. బుధవారం సికింద్రాబాద్‌లోని జూబ్లీ బస్టేషన్ పికెట్ డిపో, కంటోన్మెంట్ డిపోలను ఆయన అకస్మిక తనిఖీ చేశారు. కరీంనగర్, సిద్ధిపేట, నిజామాబాద్, గోదావరిఖని ప్రాంతాల నుంచి జెబిఎస్‌కు వచ్చే బస్‌ల అలైటింగ్‌లతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోందని పికెట్ డిఎం రవిందర్, అశ్వినీలు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. జెబిఎస్ ప్రాంగణంలో అదనంగా టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని కోరారు. కొరియర్ పార్శిల్ పాయింట్‌ను మరోచోటికి మార్చాలని చెప్పారు. జెబిఎస్ ప్రాంగణంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డు స్థలాన్ని ఆర్టీసికి అప్పగిస్తే ట్రాఫిక్ సమస్య పరిష్కారం అవుతుందని సూచించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే బోర్డు సిఈఓ మధుకర్ నాయక్‌తో ఫోన్‌లో మాట్లాడి చర్చించారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభా కర్‌తో జెబిఎస్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పికెట్ డిఎం రవిందర్, కంటోన్మెంట్ డిఎం సుధాకర్ రావ్, అసిస్టెంట్ మేనేజర్స్ ట్రాఫిక్ అశ్విని, శ్రీపతి క్రిష్ణ, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్, కాంగ్రెస్ సీనియర్ కాంగ్రెస్ నేత ముప్పిడి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.




పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న శ్రీకాంత్, ఎన్.నరసింహారెడ్డి తదితరులు

## 22,23 తేదీల్లో స్పోర్ట్స్ ఎక్స్‌పో

**నాంపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త :** స్పోర్ట్స్ ఎక్స్‌పో ఇండియా 2025 8వ ఎడిషన్ ఈ నెల 22, 23వ తేదీల్లో హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరగనుందని బిజినెస్ హెడ్ టి.జి.శ్రీకాంత్ తెలిపారు. క్రీడలు, ఫిట్‌నెస్, వెల్‌నెస్, న్యూట్రిషన్ రంగాల్లో దేశంలోని ప్రముఖ బిజినెస్ టూ కస్టమర్స్ ఎక్స్‌పోలో ఈస్పోర్ట్స్ ఎక్స్ ప్రత్యేక పెవిలియన్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇది వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈస్పోర్ట్స్ గేమింగ్ మరియు టెక్నాలజీ ఆధారిత క్రీడానుభవాలకు ఆకర్షణ కానుందన్నారు. కేలిస్తెనిక్స్ డెమాన్‌స్ట్రేషన్స్, ఎంఎంఏ-బాక్సింగ్ ప్రదర్శనలు, హైడ్రాక్స్ ఫిట్‌నెస్ ఛాలెంజ్ వంటి పలు ఆకర్షణీయమైన ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. ఈ ఎక్స్‌పోలో 60 ఎగ్జిబిటర్లు పాల్గొనున్నట్లు చెప్పారు. 22న ఉదయం 10నుండి రాత్రి 8వరకు, 23న ఉదయం 8 నుండి రాత్రి 8గంటల వరకు ప్రజలకు ఉచిత ప్రవేశం ఉంటుందన్నారు. 40వేల మంది సందర్శకులు రాగలరని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. తొలుత ముఖ్యఅతిథి శ్రీకాంత్, గౌరవ అతిథులు ఎన్.నరసింహారెడ్డి, రాజేష్, ఆర్యన్‌రెడ్డి, స్వాతివాసిరెడ్డి, డా. సౌరభ్ సురేఖా, వంశీకృష్ణ, నాగవిక్రమ్‌లు ఎక్స్‌పోకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.



వట్టినాగులపల్లిలో పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

## దాతల సహకారంతో సర్కారు బడికి కొత్త భవనం

**నార్సింగి, ఆగస్టు 13 ప్రభాతవార్త :** గండిపేట మండలం వట్టినాగులపల్లి గ్రామంలో బుధవారం ప్రభుత్వ పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించారు. స్వచ్ఛంద సంస్థలు బ్లూ యొండర్, ఐఎహెచ్‌విలు 100 గజాల స్థలంలో జి+1 అంతస్థులో నూతన భవనంను నిర్మించి ఇచ్చారు. బుధవారం ఇక్కడ తరగతులు ప్రారంభమయ్యాయి. ప్రధానోపాధ్యాయులు సునిల్ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు, దాతలు తమ పాఠశాలలను ఆధునికీకరించేందుకు ముందుకు వచ్చారని చెప్పారు. నూతన భవనాలను నిర్మించేందుకు, కంప్యూటీర్, బయాలజీ, బాటనీ, కెమెస్ట్రీ, ఫిజిక్స్ ల్యాబ్‌ల నిర్మాణానికి సహకరించడం అభినందనీయన్నారు. భవన ప్రారంభోత్సవంలో మాజీ సర్పంచ్ అనంత్‌రెడ్డి, నాయకులు రాజశేఖర్‌రెడ్డి, శేఖర్, కిషోర్ యాదవ్, అరుణ్ కుమార్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గోషామహల్ రహదారులు జలమయం

**గోషామహల్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** మహానగరంలో కురిసిన వర్షానికి రహదారులు పూర్తిగా జలమయంగా మారాయి. ఒకసారిగా వాతావరణం మారిపోయింది. వాతావరణంలో మార్పు మూలంగా వర్షం దంచి కొట్టింది వర్షం దీంతో అబిడ్స్, నాంపల్లి, కోఠి, ఇఎన్‌టి ఆసుపత్రి రహదారి, పుత్లీబౌలి, రంగమహల్‌చౌరస్తా, ఎంజెమార్కెట్ సుల్తాన్‌బజార్, అఫ్జల్‌గంజ్, బేగంబజార్ తదితర ప్రాంతాలల్లో వర్షం నీరు వరద ప్రవాహం కనిపించింది. పలు ప్రాంతాలల్లో ఈదురు గాలులతో కూడిన వర్షానికి రహదారులు జలమయ్యాయి. దీంతో వాహనదారులు అనేక అవస్థలకు గురయ్యారు. ముఖ్యంగా వర్షం నీటి కాలువలలో పూడికలు సరిగా తీయకపోవడంతోపాటు అనేక చోట్ల వర్షంనీటి కాలువలపై అక్రమ కట్టడాలు అనేకం ఉన్నాయి.

వర్షం నీరు సాఫీగా వెళ్లకుండా అక్రమ కట్టడాలు కట్టడం మూలంగా నగర పరిస్థితి ఏలాగో ఉందో చూడాల్సిందే. అటు జలమండలి, ఇటు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగంతోపాటు నగర రోడ్లపై ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేసే ట్రాఫిక్ పోలీసు,అటు లాఅండ్ ఆర్డర్ పోలీసుల సహకారంతో వర్షంనీటి కాలువలను కట్టడాలను నిర్మించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకుని వాటిని తొలగించాల్సిన అవసరం భాద్యత ఎంతైనా ఉంది. దీనికితోడు వర్షంనీటి కాలువలలో పూడికలను సక్రమంగా చేపట్టే విధంగా చూడాల్సిన అవసరం ఉంది. ప్రజా సమస్యల పరిష్కారంపై శ్రద్ధ పెడితే ఇలాంటి వర్షాలు ఎన్నిసార్లు కురిసిన రోడ్లపై వర్షం నీరు నిలువకుండా ఉంటుందన్నారు.

## ఘనంగా సహస్ర కుంకుమార్చన

**నిజాంపేట్, ఆగస్టు 13, ప్రభాతవార్త :** వాసవి క్లబ్ వనిత ఆనందగిరి నిజాంపేట్ ఆధ్వర్యంలో శ్రావణ లక్ష్మి ్మ సహస్ర కుంకుమార్చన, శ్రీ వాసవి అమ్మవారికి 102 గోత్రాల ఋషులు నామముల సారే, ఒడి బియ్యం సమర్పించారు. ముఖ్యఅతిథిగా కోలన్ నీరజ రెడ్డి, క్లబ్ గవర్నర్ ఇరుకుల ప్రదీప్, రీజనల్ చైర్ చైర్మన్ ప్రవీణ్, ఎల్ వి కుమార్, ఎండీ ఆనంద్‌లు హాజరయ్యారు. క్లబ్ అధ్యక్షురాలు నల్లమల్లి సామ్రాజ్యలక్ష్మి ్మ, ప్రధాన కార్యదర్శి పల్లా శశికళ, వైస్ ప్రెసిడెంట్ జిల్లా శ్రీదేవి, స్రవంతి, క్లబ్ సభ్యురాలు తదితరులు ఆధ్వర్యం వహించారు.

## గణపయ్యకు విశేష పూజలు

**నిజాంపేట్, ఆగస్టు 13, ప్రభాతవార్త :** నిజాంపేట జర్నలిస్ట్ కాలనీ లోని శ్రీ లక్ష్మి ్మ గణపతి దేవాలయంలో స్వామివారికి సంకటహర చతుర్థి సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. దేవస్థానం ఉత్సవ కమిటీ సభ్యులు గోవిందరావు, దేవేందర్ గుప్తా, భవ్యటీవీ డైరెక్టర్ కెవివి, సత్యనారాయణ, చెర్ల ఎల్లమ్మ బోనాల ఉత్సవ కమిటీ అధ్యక్షులు ముక్కర్ల లాలయ్య, తదితరులు పాల్గొన్నారు. అన్న ప్రసా దాల దాతలు ఓర్సు లింగస్వామి, వి.ఆనంద్, దండుగుల స్వామి, కే. సంతోష్, రవి కిరణ్, శివశక్తి ఎలక్ట్రికల్ హార్డ్వేర్ సురేష్, దామెర జగదీశ్వర్ గుప్తా తమ వంతు సహాయ సహకారాలు అందించారు.

## ర్యాగింగ్‌కి పాల్పడితే క్రిమినల్ కేసులు

**నిజాంపేట్, ఆగస్టు 13, ప్రభాతవార్త :** ర్యాగింగ్‌కి పాల్పడిన వారిపై చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయాల్సి వస్తుందని బాచుపల్లి సిఐ సి. సతీశ్ కుమార్, ఎస్ఐ ఎ.హరీశ్ హెచ్చరించారు. ప్రగతినగర్‌లోని విఎన్‌ఆర్ విజ్ఞానజ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో నిర్వహించిన ర్యాగింగ్ వ్యతిరేక వారోత్సవంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యాంటీ ర్యాగింగ్ సెల్ కన్వీనర్, ఈఐఈ విభాగానికి చెందిన డా.ఎమ్. శ్రీధర్, కళాశాల సంచాలకులు డా. బి. చెన్నకేశవరావు, ప్రధానాధ్యాపకులు డా.సి.డి. నాయుడు, పరిపాలనాధికారి విశ్రాంత కర్నల్ డి. రవి చంద్రన్, ఈఐఈ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ డా.చక్రవర్తుల కిరణ్, డా.టి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ రాజ్‌మోహన్‌కు సత్కారం

**పురానాపూల్, ఆగస్టు 13 ప్రభాతవార్త:** డివిజన్ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్ దంపతులను మజ్లీస్ నాయకులు, కార్యకర్తలు, సన్మానించారు. వరుసగా నాలుగు సార్లు విజయం సాధించి లక్షలాది రూపాయల వ్యయంతో డ్రైనేజీ, మంచినీటి పైపులైన్ పనులను చేపట్టారని చెప్పారు.



ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

### గణేష్ నవరాత్రి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**అడ్డగుట్ట, ఆగస్టు 13 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న చారిత్రాత్మకమైన శ్రీ గణేష్ టెంపుల్‌లో గణేష్ నవరాత్రి వేడుకలు బారీ ఎత్తున నిర్వహించాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ సూచించారు. దేవదాయ శాఖ, గణేష్ టెంపుల్ ఆధ్వర్యంలో రూపొందించిన గణేష్ నవరాత్రి ఉత్సవాల పోస్టర్‌ను బుధవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ప్రభాకర్ యాదవ్ (అరవింద్), ఈఓ రామక్రిష్ణ, ఆలయ ధర్మకర్తలు వి.నరేశ్, నందికంటి నాగమణి, బిక్షపతి, సాయికుమార్, వేణుగోపాల్, మల్లేశ్, నరేందర్, వందన, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ స్టేషన్‌లో తనిఖీ

**కంటోన్మెంట్, ఆగస్టు 13 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్రయాణికులతో కిట కిటలాడుతుండడంతో ముందు జాగ్రత్త చర్యగా బుధవారం సికింద్రాబాద్ రైల్వే పోలీసులు ఆర్.పి.ఎఫ్,డాగ్ స్క్వాడ్ బృందాల సంయుక్త ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్‌లోని ప్రయాణికుల బ్యాగ్‌లు సూట్ కేసులు, వివిధ వస్తువులను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్.పి.ఎఫ్. ఇన్‌స్పెక్టర్ బి.ఎస్. సరస్వతీ, జి.ఆర్.పి.ఇన్‌స్పెక్టర్ సాయి ఈశ్వర్‌గౌడ్, ఆర్.పి.ఎఫ్. ఎస్ఐ.వెంకట్‌రెడ్డి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయోద్యమ నేత రంగనాథన్‌కు నివాళి

**చిక్కడపల్లి, ఆగస్టు 13, ప్రభాతవార్త:** జాతీయ గ్రంథాలయోద్యమంలో ప్రముఖ పాత్ర వహించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ ఎస్ఆర్. రంగనాథన్ అని హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేశిరెడ్డి ఉపేందర్ రెడ్డి, కార్యదర్శి పద్మజ అన్నారు. బుధవారం అశోక్‌నగర్ నగర కేంద్ర గ్రంథాలయం ఆవరణలో నిర్వహించిన రంగనాథన్ జయంతిలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం ప్రథమ శ్రేణి గ్రంథపాలకురాలు సుబ్బలక్ష్మి ్మ, ద్వితీయ శ్రేణి గ్రంథపాలకురాలు, సీతామహాలక్ష్మీ ్మ, బొల్లం మహేందర్, సీనియర్ అసిస్టెంట్ అవినాష్ గారు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యాధుల నివారణలో బూస్టర్ డోస్ కీలకం

**చిక్కడపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త:** టీకాతో నివారించగల వ్యాధులతో భారతదేశం చేస్తోన్న పోరాటంలో మరింత ముందుకు వెళ్ళటానికి పాఠశాల వయస్సులో అందించే బూస్టర్ డోస్ కీలకం అని ప్రముఖ వైద్యులు డాక్టర్ పి మదన్ మోహన్ పేర్కొన్నారు. బుధవారం బాగ్‌లింగంపల్లిలో టీకాలపై జరిగిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. పాఠశాల ప్రవేశ వయస్సులో పిల్లలకు డిఫ్తీరియా, ధనుర్వాతం, కోరింత దగ్గు, పోలియోకు వ్యతిరేకంగా బూస్టర్ డోస్‌ను సకాలంలో అందిస్తే ఇటువంటి సమస్యలు వచ్చే అవకాశం ఉండదన్నారు.

### మాదకద్రవ్యాల నిరోధకంపై విద్యార్థుల కవిసమ్మేళనం

**రవీంద్రభారతి, ఆగస్టు 13 ప్రభాతవార్త :** యువత, ముఖ్యంగా విద్యార్థుల తద్వారా దేశ భవిష్యత్తును నిర్వీర్యం చేయాలను మాదకద్రవ్య మాఫియా ఆగడాలను ఎదురించి తగిన బుద్ధిచెప్పాల్సిన అవసరం ఉందని తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా. నామోజు బాలాచారి అన్నారు. రవీంద్రభారతి ప్రాంగణం కళాభవన్‌లోని సాహిత్య అకాడమీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన డ్రగ్స్ రహిత సమాజం కోసం-ప్రతిజ్ఞ అనే మాదకద్రవ్యాల నిరోధకంపై విద్యార్థులకు అవగాహన, కవిసమ్మేళనంలో బాలాచారి మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం యువ కవిసమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా సినీగేయ రచయిత మౌనశ్రీ మల్లిక్, కవి కొండన్న, మోహన్‌కృష్ణ, శ్రీనివాస్, రవీంద్రసూరి, రాపోలు సుదర్శన్, తిరుప్పాల్ తదితరులు, ఇందిరాప్రియదర్శిని కళాశాల విద్యార్థులు, లెక్చరర్ ఉదయశ్రీలతో వివిధ కళాశాలలకు చెందిని విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని తమ కవితలను వినిపించారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

**హైదరాబాద్ :** భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఏర్పాటుచేసిన బృందాలకు సూచించారు. బుధవారం లంగర్ హౌస్ లోని బాపు ఘాట్ వద్ద మూసీ నదిని అదనపు కలెక్టర్ జి. ముకుంద రెడ్డితో కలిసి వరద ఉధృతిని ఆమె పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నగరంలో లోతట్టు ప్రాంతాలతో పాటు మూసి పరివాహక ప్రాంత ప్రజలను బృందాలు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని అలాగే జిహెచ్ఎంసి, హైడ్రా, పోలీస్ అధికారులతో కలిసి పని చేయాలని ఆమె సూచించారు. నగరంలో ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లయితే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ 040-23202813, 7416687878కి కాల్ చేసి

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాల ఉత్సవాలు

**-శ్రీ సాయి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దిలీప్ రెడ్డి**



బోనాల ఉత్సవాలను నిర్వహిస్తున్న శ్రీ సాయి డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు

**మలక్ పేట ,ఆగస్టు 13, ప్రభాతవార్త**

బోనాల ఉత్సవాలు తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని శ్రీ సాయి డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ దిలీప్ రెడ్డి పేర్కొన్నారు. దిల్ షుక్ నగర్ లోని శ్రీ సాయి డిగ్రీ, పీజీ కళాశాలలో కళాశాల విద్యార్థులు బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కళాశాల విద్యార్థులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దిలీప్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడంతోపాటు అన్ని అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. కళాశాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడంతో విద్యార్థులకు మన పండుగలు, సంస్కృతి, సంప్రదాయాల విశిష్టత, వాటి ప్రాముఖ్యత తెలుస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. తమ కళాశాలలో అన్ని పండుగలను ఘనంగా నిర్వహిస్తున్నామని వివరించారు. తమ కళాశాల విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో పాఠ్యాంశాలను బోధిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శేఖర్ రెడ్డి, శ్రీనివాసచార్యులు, వెంకటేశ్వర్లు, శోభారాణి, షర్మిల, సుష్మ, మమత, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం

**- కార్పొరేటర్ బన్నాల గీత**



లబ్ధిదారులకు సిఎం సహాయనిధి చెక్కు అందజేస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

**ఉప్పల్ ఆగస్టు 13,ప్రభాతవార్త :**

అనారోగ్యంతో ఆసుపత్రిలో అడ్మిట్ అయిన చిల్కానగర్ డివిజన్ రాఘవేంద్ర నగర్ కాలనీ లో అపార్ట్మెంట్లో వాచ్ మన్ గా పనిచేస్తున్న సుగుణమ్మకు చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో హాస్పిటల్ కి ఖర్చులను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చిన చెక్కుని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి సుగుణమ్మ ఇంటికి వెళ్లి అందజేశారు. అనంతరం వారి యోగక్షేమాలు తెలుసుకొని వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. అనంతరం సుగుణమ్మకి ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న తనను సంప్రదించాలని వారికి ధైర్యం చెబుతూ ఆ భయం ఇచ్చారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, శ్యామ్,బాలు తదితరులు పాల్గొన్నారు.

## రేపు సంతోషిమాత దేవాలయంలో గాజులపూజ



స్వామీజీని కలిసిన దేవాలయం కమిటీ సభ్యులు

**ఎల్.బి.నగర్, ఆగస్టు 13 ప్రభాతవార్త:**

దిల్‌సుఖ్‌నగర్‌లోని శ్రీసీతారామాంజనేయస్వామి, శ్రీసంతోషిమాత దేవాలయంలో వలయావళి పూజ (గాజులపూజ) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దేవాలయం అధ్యక్షుడు పి.శ్రీనివాస్ యాదవ్, ప్రధానకార్యదర్శి రమేష్, కోశాధికారి గుడిశెట్టి అరవింద్‌గుప్తాలు తెలిపారు. గాజులపూజ కార్యక్రమానికి సంబంధించి శ్రీజగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహా సంస్థానపీఠాధీశ్వరులు, పరమహంస పరివ్రాజక అనంత శ్రీవిభూషిత శ్రీమదభినవొద్దండ విద్యాశంకరభారతీ మహాస్వామి చేతుల మీదుగా ఆహ్వాన పత్రికను కమిటీ సభ్యులు ఆవిష్కరింప చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రావణమాసం నాలుగవ శుక్రవారం సందర్భంగా 306 మంది మహిళలతో గాజులపూజా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగరాలి

**-వీర జవాన్లకు జేజేలు**

**-బిజెపి ఆధ్వర్యంలో తిరంగా యాత్ర**




తిరంగ యాత్రలో పాల్గొన్న బిజెపి నాయకులు

**ఎల్.బి.నగర్, ఆగస్టు 13 ప్రభాతవార్త:**

నాగోల్ డివిజన్ బీజేవైఎం ఆధ్వర్యంలో ఆపరేషన్ సిందూర్, హర్ ఘర్ తిరంగా యాత్రలో భాగంగా రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు సామ రంగారెడ్డి, జిల్లా అధ్యక్షులు వనపల్లీ శ్రీనివాస్‌రెడ్డి, నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణసురేందర్ యాదవ్‌లు జాతీయ జెండాలను చేతబట్టి తిరంగ బైక్ ర్యాలీ నిర్వహించారు. నాగోల్ చౌరస్తా నుంచి బండ్లగూడ వరకు తిరంగా యాత్ర కొనసాగింది. భారత్ మాతాకీ జైఅంటూ, ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడం పట్ల వీర జవాన్లకు జేజేలు కొట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ ప్రతి ఇంటా జాతీయ జెండాను ఎగరవేయలన్నారు. మహోన్నత వ్యక్తుల త్యాగాలను అందరూ గుర్తుపెట్టుకోవాలని, సైనికుల త్యాగాలను స్మరించుకోవాలని. భారతదేశం విశ్వాగురువుగా అవతరిస్తుందని, ప్రధాని నరేంద్ర మోడి నాయకత్వంలో శక్తి వంతమైన దేశంగా భారత్ ఎదుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బద్దం ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి, నాయికోటి పవన్‌కుమార్, కొప్పుల నరసింహారెడ్డి, బిజెపి డివిజన్ అధ్యక్షులు దాసరి జయప్రకాష్, పంగ శ్రీకాంత్, పంగ శ్యాంకుమార్, శ్యామల, దప్పు రాజు, నర్సింగ్, మంచి రాజేష్, నవీన్‌యాదవ్, మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చినుకు పడితే కునుకు కరువు

**-ఇంట్లోకి చేరుతున్న వరద నీరు**

**-నిధులు ఖర్చు అవుతున్న తప్పని ముప్పు**

**-శాఖల మధ్య సమన్వయ లోపమే శాపంగా మారింది**

**ఎల్.బి.నగర్, ఆగస్టు 13 ప్రభాతవార్త:**

వర్షాకాలం వచ్చిందంటే కంటినిండా కునుకు లేకుండా పోతోంది. చినుకులు పడ్డాయి అంటే ఎక్కడ వరదలు వస్తాయో అనే భయంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వరదనీరు నిలవకుండా కోట్లు ఖర్చు చేస్తున్న ఫలితం మాత్రం శూన్యం. వర్షాకాలం వచ్చిందంటే అనేక కాలనీలు ముంపున గురవుతూనే ఉన్నాయి. వర్షాకాలం వచ్చిందంటే ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల పరిస్థితి దయనీయంగా మారుతుంది. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని గడ్డిఅన్నారం, కొత్తపేట, నాగోల్, చైతన్యపురి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలు భారీ వర్షానికి ముంపునకు గురవుతున్నాయి. గడ్డిఅన్నారం డివిజన్లోని కోదండరాంనగర్, పిఅండ్‌పికాలనీ, వివేకానంద నగర్, కమలనగర్ తదితర ప్రాంతాలు వర్షాకాలంలో ముంపునకు గురికావడం పరిపాటిగా మారింది. ముంపు ప్రాంతాలను పరిరక్షించేందుకు కోట్లాది రూపాయల నిధులు ఖర్చు అవుతున్న ఎటువంటి ప్రయోజనం లేకుండా పోతుందని స్థానికులు అధికారుల తీరుపట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షం వచ్చిందంటే పలు కాలనీలలోని నివాసాలు, అపార్ట్మెంట్ సెల్లార్లలో కూడా వర్షంనీరు నిండుతుంది.



వర్షం నీరు చేరిన దృశ్యాలు

వర్షం ఎప్పుడు వస్తుందో తెలియక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వర్షాల కారణంగా కాలనీలు ముంపునకు గురవుతున్నాయని తెలిసి కోట్లాది రూపాయల నిధులు ఖర్చు చేస్తున్న శాఖల మధ్య సమన్వయం లోపం కారణంగా ముంపు ప్రాంతాలకు మాత్రం ఇబ్బందులు తప్పడం లేదు. అయితే లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురవుతున్న విషయాన్ని పరిగణంలోకి తీసుకొని శాశ్వత పరిష్కారం కోసం మాత్రం అధికారులు సన్నద్ధం కాకపోవడం పలు విమర్శలకు దారితీస్తుంది. భారీవర్షాల కారణంగా ప్రమాదాలు జరిగితే ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు కట్టకట్టుకుని వచ్చి పరామర్శించి అది చేస్తాం ఇది చేస్తాం అంటూ హామీలు ఇస్తున్నారు తప్ప శాశ్వత పరిష్కారం పట్ల మాత్రం శ్రద్ధ చూపడం లేదని బాధితులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్న అధికారులు లోతట్టు ప్రాంతాలు ముంపునకు ఉరికాకుండా, వర్షపునీరు నిలవకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

## బిజెవైఎం ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా బైక్ ర్యాలీ

**వనస్థలిపురం. ఆగస్టు.13.ప్రభాతవార్త :**

రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగా బైక్ ర్యాలీ యాత్ర నాగోల్ డివిజన్‌లోని భారత్ పెట్రోల్ బంక్ వద్ద ప్రారంభమై, వనస్థలిపురం కాంప్లెక్స్ వద్ద ముగిసింది. కాంప్లెక్స్ వద్ద జరిగిన సభా కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...భారతదేశం స్వాతంత్రం కోసం అనేక మంది మహానుభావులు తమ ప్రాణాలను త్యాగం చేశారు. వారి త్యాగాల వల్లే మనకు ఈరోజు స్వేచ్ఛా జీవనం లభించింది. యువత ఈ స్వేచ్ఛను సద్వినియోగం చేసుకొని దేశ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేయాలి. తిరంగా పతాకం కేవలం ఒక జెండా కాదు, అది మన గౌరవం, మన ఆత్మగౌరవానికి ప్రతీక" అన్నారు. అలాగే,హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా ప్రతి ఇల్లు జాతీయ పతాకంతో అలంకరించబడితే, అది దేశభక్తి ఉత్సాహాన్ని మరింత పెంచుతుంది. ప్రతి పౌరుడు జాతీయ జెండాను గౌరవించాలి, దేశ సమైక్యతకు కట్టుబడి ఉండాలి. యువతలో దేశభక్తి భావాన్ని నింపడం, జాతీయ ఐక్యతను బలపరచడం కోసం ఇలాంటి కార్యక్రమాలు చాలా అవసరం" అని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు చింతల అరుణ సురేందర్



కార్యక్రమంలో మాట్లాడుతున్న వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి

యాదవ్, కళ్ళం నవజీవన్ రెడ్డి, బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, నాయకోటి పవన్ కుమార్, మొద్దు లచ్చిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్, జక్కిడి ప్రభాకర్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు మునగాల హరీష్ రెడ్డి, పంగా శ్రీకాంత్, కాట క్రాంతి కుమార్ గౌడ్, విష్ణువర్ధన్ రావు, జయప్రకాశ్, ఎరుకల మల్లేష్ గౌడ్, గుండె కిరణ్ కుమార్, నవీన్ యాదవ్, మహిళా మోర్చా నాయకులు, భారతీయ జనతా యువమోర్చా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలి..

**అత్యవసర సేవలకై కంట్రోల్ రూమ్ నెంబర్లను సంప్రదించండి : పీర్జాదిగూడ కమిషనర్ త్రిల్లేశ్వర్ రావు**

**మేడిపల్లి ,ఆగస్టు 13 ప్రభాతవార్త :**

రానున్న 72 గంటలు భారీ వర్షం ఉన్నందున ప్రజలకు ఏ సమస్య రాకుండా ఉండేందుకు అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ టిఎస్వీఎన్ త్రిల్లేశ్వర్ రావు తెలిపారు.బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ మేడ్చల్‌మల్కాజ్గిరి గారి ఆదేశాల మేరకు పీర్జాదిగూడ మున్సిపల్ పరిధిలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడుతూ... లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా తీసుకోవాల్సిన చర్యలు, పారిశుధ్య నిర్వాహణ డ్రైనేజి సమస్యలు, నీరు నిల్వకుండా తీసుకోవాల్సిన జాగ్రతలు, ట్రాఫిక్ సమస్య, ఎలక్ట్రిసిటి నిర్వాహణ, గుంతలను పూడ్చుట, త్రాగునీరు, రోడ్డు పక్కన గుంతలు పూడ్చుట, వంట సమస్యలు చర్యకు వచ్చినట్లు తెలిపారు. 24గంటలు 3 షిఫ్ట్ వారిగా అధికారులకు, సిబ్బందికి విధులు కేటాయించినట్లు తెలిపారు.అత్యవసర సేవలకై కంట్రోల్ రూమ్ నెంబర్లు 900113667, 18004257577 హైడ్రా కంట్రోల్ రూం నెంబర్ 9000113667 ను సంప్రదించాలని కోరారు.ప్రజలకు ఏ సమస్య రాకుండా సిద్దంగా ఉన్నామని ప్రజలు ఆందోళన చెందవద్దని కోరారు.



వర్షాకాల ముందస్తు జాగ్రత్త సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ త్రిల్లేశ్వరరావు, తాహసిల్దార్ హసీనా ,ఇన్స్పెక్టర్ గోవిందరెడ్డి ,ఇతర అధికారులు

కూలిపోయే ప్రమాదం ఉన్న ఇళ్లను ప్రజలు త్వరగా ఖాళీ చేయాలని కోరారు. అత్యవసర నిమిత్తము మేడిపల్లి, పీర్జాదిగూడ ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు కల్పించామన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హసీనా, ఇరిగేషన్ డిప్యూటి ఇఇ చెన్నకేశవరెడ్డి,ఎ.ఇ రమేష్, రోడ్లు, భవనాల శాఖ నేషనల్ హైవే డిప్యూటి ఇఇ బి.సరిత, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రవీందర్,మేడిపల్లి సీఐ గోవిందరెడ్డి, టిజిఎస్పిడిసిఎల్ ఎఇలు ప్రదీప్కుమార్, హరినాథ్, సత్యనారాయణరెడ్డి, నగరపాలక సంస్థ అధికారులు డిప్యూటీ ఇ. ఇ జి. సాయినాథ్ గౌడ్, మేనేజర్లు క్రాంతికుమార్, కిశోర్, ఎస్ఐ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

**మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**సరూర్‌నగర్, ఆగస్టు 13 ప్రభాతవార్త:**

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మహేశ్వరం నియోజకవర్గంలోని అన్ని విభాగాల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి ఆదేశించారు. నియోజకవర్గంలోని జల్‌పల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం ఆమె ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మున్సిపాలిటీల పరిధిలో ముంపు సమస్యలు ఉన్న ప్రాంతాలపై చర్చించారు. స్థానిక ఉస్మాన్‌నగర్, నబీల్ కాలనీ, శ్రీరామ కాలనీ ప్రజలకు పరిసర చెరువుల వల్ల ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని కమీషనర్‌కు సూచించారు. మున్సిపాలిటీ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి విపత్కర సమయంలో సమస్యలు తీవ్రతరం కాకుండా విధులు నిర్వహించాలని అన్నారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మాజీ ప్రజాప్రతినిధుల కూడా ప్రజల కోసం పని చేయాలనీ




జల్‌పల్లి మున్సిపాలిటీలో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న సబితా ఇంద్రారెడ్డి

అధికారులకు సహాయ సహకారాలు అందించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ బి.వెంకట్‌రామ్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ అహ్మద్ సాది, డిఇఇ, పలువురు అధికారులతో పాటు యూసుఫ్ పటేల్, ఎంఐఎం, బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్‌లకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ కో-ఆప్షన్ సభ్యులు, పలువురు నాయకులు, కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారులు, సిబ్బందితో కమిషనర్ సమీక్ష



బడంగ్‌పేట్‌లో సమీక్ష నిర్వహిస్తున్న కమీషనర్ సరస్వతి

**సరూర్‌నగర్, ఆగస్టు 13 ప్రభాతవార్త:**

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో బుధవారం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమీషనర్ పి.సరస్వతి అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు తీసుకోవాల్సిన చర్యలను ఆమె వివరించారు. కార్పొరేషన్‌లోని డివిజన్లలో శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి వాటిని తొలగించడానికి తీసుకోవాల్సిన చర్యలను వెల్లడించారు. అదే విధంగా ముంపు ప్రాంతాల్లో చేపట్టాల్సిన పనులను వివరించారు. వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలని ఆమె సూచించారు. డివిజన్లలో చెత్తా చెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ జాన్‌కృపాకర్, డిఇఇ వెంకన్న, మెప్మా ప్రతినిధి శంకర్, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## సాయి కుటుంబానికి బిజెపి నేతల పరామర్శ



మృతుడు సాయి కుటుంబాన్ని పరామర్శిస్తున్న అందెల శ్రీరాములు యాదవ్, గుర్రం మల్లారెడ్డి తదితరులు

**సరూర్‌నగర్, ఆగస్టు 13 ప్రభాతవార్త:**

గుండె పోటుతో అకాల మృతి చెందిన నవ వరుడు బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 30వ డివిజన్ లక్ష్మీదుర్గా కాలనీకి చెందిన సాయి అనిల్‌కుమార్ కుటుంబాన్ని బుధవారం మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములు యాదవ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన సాయి తల్లిదండ్రులను, ఇతర కుటుంబ సభ్యులతో మాట్లాడి మనోధైర్యంతో ఉండాలని అన్నారు. తాము అండగా ఉంటామని ఆయన వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు గుర్రం మల్లారెడ్డి, రాష్ట్ర బిజెపి ఓబిసి మోర్చా నాయకుడు, మాజీ సర్పంచ్ నడికుడ యాదగిరి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్లు గౌర రమాదేవి శ్రీనివాస్, బంగారు అనితారాణి ప్రభాకర్, నాయకులు మోర లోకం, కుంటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**బోడుప్పల్ కమిషనర్ శైలజ**



బోడుప్పల్లో భారీ వర్షాల దృశ్య ముందస్తు జాగ్రత్త సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ శైలజ, తహసిల్దార్ హసీనా ,ఇన్స్పెక్టర్ గోవిందరెడ్డి ,హైడ్రా, మున్సిపల్ అధికారులు

**బోడుప్పల్, ఆగస్టు 13 ప్రభాతవార్త:**

నగరంలో రాబోయే 72 గంటలలో భారీ వర్ష సూచన,హెచ్చరికల దృష్ట్యా బుధవారం బోడుప్పల్ కమీషనర్ ఎ. శైలజ ఆధ్వర్యములో పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్,హెల్త్,హైడ్రా అధికారులతో ప్రత్యేక అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో నీటి ముంపు ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని,ప్రజలకు ముందు జాగ్రత్త చర్యలపై అవగాహన కల్పించడం,అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం అందించడం, ప్రమాద ప్రాంతాల గుర్తింపు,రక్షణ బృందాల సిద్ధం వంటి అంశాలపై సమావేశంలో చర్చ జరిగింది.అదే విధంగా కార్యాలయము లో ఎమర్జెన్సీ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగింది.కంట్రోల్ రూమ్ నెంబర్ : 04027215959 ను సంప్రదించాలని కమిషనర్ ఏ శైలజ తెలిపారు.ఇట్టి సమావేశములో మేడిపల్లి మండలం తహసీల్దార్ హసీనా,ఇన్స్పెక్టర్ గోవింద రెడ్డి,అసిస్టెంట్ ఇంజనీర్ పరమేష్, హెల్త్ డిపార్ట్మెంట్ మెడికల్ ఆఫీసర్ ప్రణీత్,హైడ్రా అధికారులు,అసిస్టెంట్ మునిసిపల్ కమీషనర్ శ్యామ్ సుందర్ రావు,మునిసిపల్ అధికారులు, వార్డ్ ఆఫీసర్స్,వార్డ్ సూపెరవైసర్స్ పాల్గొన్నారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి : రజిత పరమేశ్వర్ రెడ్డి



వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఉప్పల్ కార్పొరేటర్ ఎం. రజిత పరమేశ్వర్ రెడ్డి తదితరులు

**ఉప్పల్ ఆగస్టు 13,ప్రభాతవార్త :**

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో 72 గంటల పాటు అప్ర మత్తంగా ఉండాలని అధికారులకు ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి సూచించారు. జీహెచ్ఎంసీ, హైడ్రా, విద్యుత్, రెవెన్యూ, ఇతర అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించిన విధంగా వివిధ విభాగాల అధికారులతో బుధవారం కార్పొరేట ర్ రజిత పరమేశ్వర్ రెడ్డి వార్డు కార్యాలయంలో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. విభాగాల వారీగా అధికారులు, సిబ్బంది వర్షాల నేపథ్యంలో ముందస్తుగా చేపట్టాల్సిన చర్యలు గురించి చర్చించారు. లోతట్టు ప్రాంతాల ప్రజల ను అప్రమత్తం చేయడంతో పాటు ఏదైనా ఇబ్బందికర పరిస్థితులు తలెత్తితే వెంటనే సురక్షిత ప్రాం తాలకు తరలించేందుకు కూడా సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఈ హరిలాల్ నాయక్ , శానిటైజర్ డిఈ చందన , వాటర్ వర్క్స్ మేనేజర్, సత్యనారాయణ , ఏఈ రాజ్ కుమార్ , హైడ్రా మార్షల్ వీరేందర్ , ఎంటమాలజీ సూపర్వైజర్ మహేందర్ , అజయ్ , ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు, బాకారం లక్ష్మణ్, ఈగ ఆంజనేయులు ముదిరాజ్, బజారు జగన్నాథ గౌడ్, లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవి రెడ్డి, భాస్కర్ రెడ్డి, సుంకు, శేఖర్ రెడ్డి, కుసంగుల సతీష్ ముదిరాజ్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల వ్యతిరేకంగా మల్కాజిగిరి డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిజ్ఞ

**నేరెడ్ మెట్, ఆగస్టు 13,ప్రభాతవార్త :**

మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిజ్ఞ పూనారు. బుధవారం కళాశాల ఎన్ఎస్ఎస్ (జాతీయ సేవా పథకం) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల చేత ఈ ప్రతిజ్ఞ నిర్వహించారు."డ్రగ్స్ రహిత సమాజం నిర్మాణం కోసం క్రియా శీల పాత్ర వహిస్తాను. డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు, అక్రమ రవాణా గురించి తెలిసిన సమాచారం సంబంధిత అధికారులకు చేరుస్తాను" అనే సంకల్పంతో విద్యార్థులు ఏకమయ్యారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రాజు అధ్యక్షత వహించగా,ఎన్ఎస్ఎస్ మూడు యూనిట్ల ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా క్టర్ జగన్, డాక్టర్ హరిత, డాక్టర్ ప్రదీప్ పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వ డ్రగ్స్ ఫ్రీ సొసైటీ లక్ష్య సాధనలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

## డిపిఎస్ స్కూల్‌లో కనుల పండువగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ




హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పాల్గొన్న డిపిఎస్ సిఇఓ యశస్వి మల్కా, బిజెపి నేతలు చంద్రశేఖర్ తివారి, అందెల శ్రీరాములు యాదవ్ తదితరులు

**సరూర్‌నగర్, ఆగస్టు 13 ప్రభాతవార్త:** బాలాపూర్ మండలం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్‌లోనున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (డిపిఎస్) లో బుధవారం హర్ ఘర్ తిరంగా వేడుకలు ఘనంగా జరిగాయి. 79వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలను పురస్కరించుకొని భారత ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు డిపిఎస్ యాజమాన్యం హర్ తిరంగా వేడుకలను కనుల పండువగా నిర్వహించింది. ఈ సందర్భంగా విద్యార్థులు త్రివర్ణ పతాకాలతో కూడిన సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా దేశభక్తిని చాటారు. దేశ ప్రతిష్ట, సైనికుల సాహసాలు, ప్రజల ఐక్యత ప్రతిబింబించేలా వారు నృత్యాలు, పాటలతో చేసిన ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అదే విధంగా స్వాతంత్ర్య సమరయోధులు, త్యాగధనులు, అమరులకు సంబంధించి ప్రదర్శించిన స్కిట్‌లు అబ్బురపరిచాయి. ఈ కార్యక్రమంలో ఢిల్లీ పబ్లిక్ స్కూళ్ళ సిఇఓ యశస్వి మల్కా, తెలంగాణ బిజెపి సంఘటనా బాధ్యుడు చంద్రశేఖర్ తివారి, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్, పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనుపమ సక్సేనా, కార్పొరేషన్ బిజెపి మాజీ ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి, గూడెపు ఇంద్రసేన, పార్టీ అధ్యక్షుడు రామిడి వీరకర్ణారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.